# Farmers meet on biocontrol strategies for rugose whitefly held at Srikakulam district, Andhra Pradesh

The newspaper clipping published in Telugu dailiesSakshi and Enadu on 7-01-2020

AndhraPrabhaon 7-01-2020 highlights the farmer's meet held on 06-01-2020 at Ranasthalam (Srikakulam dist.) A.P.The meeting was organized by ANGRAU, RARS, Anakapalli and ICAR-NBAIR, Bengaluru for the benefit of coconut farmers in Srikakulam dist. A.P. The meeting was chaired by Dr. P. Jamuna, Associate Director of Research and attended by ICAR-NBAIR scientists Dr.N. Bakthavatsalam, Dr. B. Ramanujam, Dr. A. N. Shylesha and Dr. R. Rangeshwaran. Dr. M.  Visalakshi, principal scientist, ANGRAU, RARS, Anakapalli co-ordinated the programme. The farmers were exposed to biocontrol strategies available for the management of coconut Rugose spiralling whitefly which is causing extensive damage to coconut and banana cultivation in the region. Detailed practical procedures for village level mass productionof *Isariafumosorosea* and *Encarsiaguadeloupae*includingmethods of application were explained to the farmers. More than 100 farmers attended the meeting and free samples were distributed to farmers.



శ్రీకాకుళం
SRIKAKULAM

## రోగస్ తెల్లదోమ యాజమాన్యంపై రైతులకు అవగాహన

రణస్థలం, జనవరి 6 (ప్రభ న్యూస్): కొబ్బరిమొక్కలను ఆశించి, వాటిని నాశనం చేస్తున్న రోగస్ అనే తెల్లదోమ ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొబ్బరి రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఐకార్ నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్‌సెక్ట్ రిసోర్స్(బెంగళూరు) కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ, రోగస్ తెల్లదోమ ఉధృతిని తగ్గించడంలో ఐసీరియా ఫ్యూమోసీరేశియ ఆ అనే ఒక రకమైన శిలీంద్రం తగ్గిస్తుందని తన పరిశోధనల్లో వెల్లడయ్యిందని తెలిపారు. అలాగే మండల వెంకటరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఐశీరియా తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ రెడ్డీస్ పౌండేషన్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యాన రంగాల్లో మిత్ర కార్యక్రమం ద్వారా చేస్తున్న సాంకేతిక పద్దతులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ భక్తవత్సలం, శైలేష్, టక్కలి ఉధ్యానశాఖ సహాయ స ంచాలకులు జి. వరప్రసాద్, శాస్త్రవేత్త రాజశేఖర్, రెడ్డిస్ పౌండేషన్ సమాయ మేనేజర్ ఆర్. హరిబాబు, తవిటినాయుడు, దేవుడుబాబు, నారాయణరావుతోపాటు, పలువురు రైతులు పాల్గొన్నారు.

Andhra Prabhaon 7-01-2020

సాక్షి 24|7
మంగళవారం 7-1-2020
శ్రీకాకుళం
SRIKAKULAM
గరిష్ఠం 24.0 / కనిష్ఠం 20.0

# తెల్లదోమ నివారణకు 'ఐసీరియా'

- ఐసీరియా తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

రణస్థలం: కొబ్బరి తోటలను ఆశించి రైతుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న రూగోస్ సర్పిలాకారా తెల్లదోమకు ఎటువంటి రసాయన మందులు పిచికారీ చేయరాదని ఐకార్ నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్సెక్ట్ రిసోర్సెస్( బెంగళూరు) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామానుజం తెలిపారు. మండలంలోని వెంకటరావుపేటలో ఏర్పాటు చేసిన ఐసీరియా తయారీ కేంద్రాన్ని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ డైరెక్టర్ కేవీఎస్ఎన్ రాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం కొబ్బరి తోటల్లో రూగోస్ తెల్లదోమ యాజమాన్యంపై ఆవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదోమ నివారణకు రసాయనాలు పిచికారీ చేస్తే ప్రకృతిలో సహజ సిద్ధమైన మిత్ర పురుగులు నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామీణ స్థాయిలో దీని నివారణకు ఉపయోగించే ఐసీరియా తయారీ కేంద్రాన్ని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆమదాలవలస కేవీకే కో–ఆర్డినేటర్ డాక్టర్ చిన్నంనాయుడు, ఉద్యానవన శాఖ ఏడీ వరప్రసాద్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సాక్షి శ్రీకాకుళం Tue, 07 January 2020
https://epaper.sakshi.com/c/47

Sakshi on 7-01-2020

ఈనాడు
శ్రీకాకుళం
మంగళవారం 7 జనవరి 2020 12 పేజీలు

# రసాయనాలతో మిత్రపురుగులు నాశనం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త రామానుజం

**రణస్థలం, న్యూస్‌టుడే:** కొబ్బరి తోటల్లో రూగోస్ తెల్లదోమ నివారణకు ఎలాంటి రసాయన మందులు పిచికారీ చేయొద్దని నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్ ఇన్సెక్ట్ రిసోర్సెస్ బెంగళూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామానుజం అన్నారు. వెంకట్రావుపేట గ్రామంలో సోమవారం కొబ్బరి తోటల్లో రూగోస్ తెల్లదోమపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. రసాయన మందులు పిచికారీ చేస్తే సహజసిద్ధమైన మిత్ర పురుగులు నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. తెల్లదోమ నిరోధక శక్తిని పెంచుకునే అవకాశముందన్నారు. రూగోస్ తెల్లదోమ ఉధృతిని తగ్గించడంలో ఐసీరియా ఫ్యూమోసేరేశియా అనే ఒక రకమైన శిలీంధ్రం తగ్గిస్తుందని తన పరిశోధనలో వెల్లడైందన్నారు. జీవ నియంత్రణ పద్ధతి ద్వారా మాత్రమే సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. గ్రామీణ స్థాయిలో తెల్లదోమ నివారణకు ఉపయోగించే ఐసీరియా తయారీ కేంద్రాన్ని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషను ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం పట్ల సస్యరక్షణ శాస్త్రవేత్త రంగేశ్వరన్ హర్షం వ్యక్తం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస ప్రోగ్రాం కోఆర్డినేటరు చిన్నంనాయుడు, శాస్త్రవేత్త చిట్టిబాబు మాట్లాడుతూ తెల్లదోమ నివారణకు శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులు, రైతులు సమిష్టిగా కృషి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. ఉద్యానశాఖ సహాయ సంచాలకులు వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తెల్లదోమ నివారణకు ఉపయోగించే జీవ నియంత్రణ మందులు పిచికారీ చేసుకోడానికి 50 శాతం రాయితీతో స్ప్రేయర్లు అందించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు జమున, విశాలాక్షి, భక్తవత్సలం, శైలేష్, రాజశేఖర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషను డిప్యూటీ మేనేజరు వై. శిరీష్, సహాయ మేనేజరు హరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

Enadu on 7-01-2020

ప్రజాశక్తి

శ్రీకాకుళం

మంగళవారం
జనవరి - 7
2020
12 పేజీలు

# రసాయనాలతో మిత్ర పురుగులు నాశనం

**ఐకార్ - నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్సెక్ట్ రీసోర్సెస్ ప్రధాన శాస్త్రవేత్త రామానుజం**



మాట్లాడుతున్న శాస్త్రవేత్త రామానుజం

ప్రజాశక్తి- రణస్థలం

కొబ్బరి తోటల్లో రసాయనాలను వినియోగిస్తే మిత్ర పురుగులు నాశనమవుతాయని బెంగుళూరుకు చెందిన ఐకార్ - నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్సెక్ట్ రిసోర్సెస్ ప్రధాన శాస్త్రవేత్త రామానుజం తెలిపారు. స్థానిక వెంకటరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఐశీరియా తయారీ కేంద్రాన్ని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ డైరెక్టర్ కె.వి.ఎస్.ఎన్.రాజుతో కలిసి బెంగుళూరుకు చెందిన ఐకార్ - నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్సెక్ట్ రిసోర్సెస్ ప్రధాన శాస్త్రవేత్త రామానుజం సోమవారం ప్రారంభించారు. కొబ్బరి పంటను నాశనం చేస్తున్న రూగోస్ సర్పిలాకార తెల్లదోమకు నివారణ పద్ధతులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజం మాట్లాడుతూ "రూగోస్ తెల్ల దోమ ఉధతిని తగ్గించడంలో "ఐసీరియా ఫ్యూమోసేరేశియా" అనే ఒక రకమైన శిలీంధ్రం తగ్గిస్తుందని తన పరిశోధనల్లో వెల్లడైందన్నారు. ఈ తెల్లదోమ చాలా వేగంగా వ్యాప్తి చెందే పురుగు కావడంతో జీవ నియంత్రణా పద్ధతి ద్వారా మాత్రమే సమర్థవంతంగా అరికట్టవచ్చని సస్యరక్షణ శాస్త్రవేత్త రంగేశ్వరన్ అన్నారు. ఆముదాలవలస కషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చిన్నం నాయుడు, చిట్టిబాబు మాట్లాడుతూ తెల్ల దోమ నివారణకు శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులు, రైతులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. విస్తత స్థాయిలో అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు.

శ్రీకాకుళం ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తెల్లదోమ నివారణకు ఉపయోగించే జీవ నియంత్రణ మందులు, పిచికారీ చేసుకోవడానికి స్ప్రేయర్లు 50 శాతం రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జమున మాట్లాడుతూ తమ పరిశోధనా స్థానంలో రైతు మిత్రులకు తెల్లదోమ యాజమాన్యంపై శిక్షణ ఇచ్చిన ప్రధాన శాస్త్రవేత్త ఎం.విశాలాక్షి కషిని ఈ సందర్భంగా అభినందించారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ వై.శిరీష్ వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో మిత్ర కార్యక్రమం ద్వారా చేస్తున్న సాంకేతిక పద్ధతులకు సహాయ సహకారాలు అందించిన శాస్త్రవేత్తలకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు భక్త వత్సలం, శైలేష్, టెక్కలి ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు వరప్రసాద్, శాస్త్రవేత్త రాజశేఖర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సహాయ మేనేజర్ ఆర్.హరిబాబు, తవిటినాయుడు, దేవుడు బాబు, నారాయణరావు, రైతులు పాల్గొన్నారు.

Tue. 07 January 2020

Prajasakthi on 7-01-2020

ఆంధ్రజ్యోతి

శ్రీకాకుళం

12 మంగళవారం 7 జనవరి 2020



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## తెల్లదోమ నివారణపై దృష్టిపెట్టండి

**రణస్థలం, జనవరి 6:** కొబ్బరితోటను ఆశించే తెల్లదోమ నివారణపై రైతులు దృష్టిసారించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రామానుజం అన్నారు. సోమవారం వెంకటరావుపేటలో ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదోమ ఆశించడంతో కొబ్బరిలో దిగుబడి గణనీయంగా తగ్గుముఖం పడుతుందన్నారు. తెల్లదోమ చాలా వేగంగా వ్యాప్తిచెందే పురుగు కావాడం వల్ల... జీవ నియంత్రణ పద్ధతి ద్వారా మాత్రమే సమర్థవంతంగా అరికట్టవచ్చని సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రంగేశ్వరన్ అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నంనాయుడు, డాక్టర్ చిట్టిబాబు, భక్తవత్సలం, శైలేష్,వరప్రసాద్, రాజశేఖర్, ఫౌండేషన్ మేనేజర్ హరిబాబు, తవిటినాయుడు, దేవుడుబాబు, నారాయణరావు పాల్గొన్నారు.

Andhra Jyothy on 7-01-2020